www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా(Hydra) కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.



సంపుటి: 01 సంచిక: 120 హైదరాబాద్ శనివారం 19-07-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు



2

## శిశు పాలుడు ఫామ్ హౌస్‌లో పడుకుండు

- కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల, జీ.ఓలు, ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్‌ను ఎద్దేవా చేసిన కిరణ్ కుమార్
- బీసీ రిజర్వేషన్లపై సవాల్ – 42 శాతం ఇవ్వగలవా కేటీఆర్? :ఎంపీ కిరణ్

## ఢిల్లీ హోటల్లో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు

బనకచర్లపై రేవంత్ అబద్ధాలు మాట్లాడారన్న జగదీశ్ రెడ్డి

మన నదులు మనకు లేకుండా కుట్ర చేస్తున్నారని మండిపాటు

ఢిల్లీ నుంచి ఫోన్ రాగానే హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారని ఎద్దేవా



3

### హోండా షోరూంలోకి వరదనీరు..

## చిక్కుకున్న 80 మంది సిబ్బంది

- హోండా షోరూంలోకి వరదనీరు, చిక్కుకున్న సిబ్బంది
- భారీ వర్షంతో 'పైగా' కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం
- హోండా షోరూమ్‌లోకి పెద్ద ఎత్తున చేరిన వరద నీరు



2



2

## అప్పుడు నేను కుడా నా పదవికి రాజీనామా చేస్తా

- ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునరుత్థానం అవసరం
- బీసీ సీఎం కోసం రేవంత్‌కు సవాల్ విసిరిన రామచందర్ రావు
- కేంద్ర బీజేపీ పాలన విజయాలు.. రిజర్వేషన్లపై స్పష్టత



## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది: సీపీఐ నారాయణ

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య

2

### హెచ్ సీఏలో క్విడ్ ప్రో కో జరిగినట్టు ఈడి గుర్తింపు..

## లక్షల్లో లబ్ధి పొందిన సభ్యులు

- హెచ్ సీఏలో లో క్విడ్ ప్రో కో జరిగినట్టు ఈడి గుర్తింపు
- 90 లక్షల రూపాయలు క్విడ్ ప్రో కో జరిగినట్టు గుర్తించారు





**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) స్కామ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు కొనసాగిస్తోంది. సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. హెచ్ సీఏలో లో క్విడ్ ప్రో కో జరిగినట్టు ఈడి గుర్తించింది. టెండర్లు లేకుండా అనుకూలమైన వారికే పనులు కేటాయించడంతో HCA సభ్యులు భారీగా లబ్ది పొందినట్టు ఈడి గుర్తించింది. కొద్ది రోజుల క్రితమే HCA మాజీ ట్రెజరర్ సురేందర్ అగర్వాల్, అతడి భార్యను విచారించింది ఈడీ. రూ. 90 లక్షల రూపాయలు క్విడ్ ప్రో కో జరిగినట్టు గుర్తించారు.

క్రికెట్ బాల్స్ టెండర్ల, జిమ్ సామాను టెండర్లు, స్టేడియం కుర్చీలు టెండర్ లు తమకు కేటాయించినందుకు లక్షల రూపాయలు లంచం ఇచ్చినట్లుగా వెలుగుచూసింది. మాజీ HCA ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ భార్య

...మిగితా2లో



## హైదరాబాద్‌లో భారీ వర్షాలు..

- రోడ్లపై నీటిమునిగిన రోడ్లు
- హైదరాబాద్‌లో ఉరుములు, ఈదురుగాలులతో భారీ వర్షం
- రోడ్లు నీటిమునిగిన పరిస్థితులు.. ట్రాఫిక్ జామ్‌తో ప్రజలకు ఇబ్బంది
- 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరికలు

2

## అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?: సీఎం రేవంత్‌రెడ్డి



2

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి

ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న

మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా



3



2

## కేసీఆర్ భోజనం పెడుతుంటే.. సీఎం రేవంత్ బిర్యానీ పెడతాడని గెలిపిస్తే మోసం చేశాడు

- ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు
- మమత హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు
- అభివృద్ధే లక్ష్యంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పని చేశారు



# హైదరాబాద్‌లో భారీ వర్షాలు..

- రోడ్లపై నీటిమునిగిన రోడ్లు
- హైదరాబాద్‌లో ఉరుములు, ఈదురుగాలులతో భారీ వర్షం
- రోడ్లు నీటిమునిగిన పరిస్థితులు.. ట్రాఫిక్ జామ్‌తో ప్రజలకు ఇబ్బంది
- 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరికలు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శుక్రవారం భారీ వర్షం కురుస్తోంది. అమీర్‌పేట, ఖైరతాబాద్, యూసుఫ్‌గూడ, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్‌నగర్, కొత్తపేట, రాజేంద్రనగర్, ఓల్డ్ సిటీ, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి వంటి పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. ఉరుములు, ఈదురు గాలులతో కూడిన ఈ వర్షం మరో గంటపాటు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం (HMD) వెల్లడించింది.

భారీ వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ జామ్‌లు చోటుచేసుకోవడంతో GHMC, జలమండలి, హైడ్రాఫోర్స్ అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

రానున్న రెండు గంటల్లో జగిత్యాల, మెదక్, మంచిర్యాల, కరీంనగర్, ఆసిఫాబాద్, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, వరంగల్, జనగామ, కామారెడ్డి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని HMD తెలిపింది. ఈ నెల 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



# అప్పుడు నేను కుడా నా పదవికి రాజీనామా చేస్తా

- ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునరుత్థానం అవసరం
- బీసీ సీఎం కోసం రేవంత్‌కు సవాల్ విసిరిన రామచందర్ రావు
- కేంద్ర బీజేపీ పాలన విజయాలు.. రిజర్వేషన్లపై స్పష్టత

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు.

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని తెలిపారు.

బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తుచేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు.

బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# హెచ్ సీఏలో క్విడ్ ప్రో కో జరిగినట్టు ఈడి గుర్తింపు.. లక్షల్లో లబ్ధి పొందిన సభ్యులు

**మొదటిపేజీ తరువాయి**

పేరు మీద JB jewelers ఖాతా లోకి లంచం డబ్బులు జమ అయినట్లు గుర్తించారు. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులను క్రికెట్ అభివృద్ధి కోసం కాకుండా సొంత పనులకు వాడినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. స్టేడియం టెండర్ల నుంచి మొదలుకుని టికెట్ల విక్రయం దాకా అన్నిట్లో గోల్మాల్‌కు పాల్పడ్డట్లు గుర్తించారు.

గత 10 ఏళ్లలో బీసీసీఐ నుంచి HCA కు 800కోట్లకు పైగా నిధులు వచ్చినట్లు తేలింది. కోట్ల రూపాయలు ఉన్న HCA అకౌంట్ ను సైతం సొంత ప్రయోజనాలకు వాడారని ఆరోపణలు వస్తున్నాయి. 2022 లో జస్టిస్ లావ్ నాగేశ్వర్ రావ్ విచారణలో అనేక విషయాలు బట్టబయలు అయ్యాయి. క్రికెట్ బాల్స్, స్టేడియం చైర్స్, జిమ్ పరికరాలు టెండర్లు లలో కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్టు ఫోరెన్సిక్ ఆడిట్ లో నిర్ధారణ అయింది. ఈ వ్యవహారంపై గతంలోనే HCA సభ్యులను విచారించింది ఈడి.

HCA అధ్యక్షుడు జగన్ మోహన్ రావ్ సైతం ఇదే రీతిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డట్లు గుర్తించారు. HCA లోకి ఎంట్రీ కావడానికి ఎవరెవరికి ఎంత ఇచ్చారో తేల్చనున్నది ఈడి. IPL మ్యాచ్ ల సందర్భంగా టెండర్ల విషయంలోనూ సొంత వాళ్లకే ప్రయోజనాలు చేకూరేలా జగన్ వ్యవహరించినట్లు సమాచారం. ఫుడ్ క్యాటరింగ్, స్టేడియం లో స్టాల్స్, టికెట్స్ కేటాయింపులోనూ తన వారికే కట్టబెట్టుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.

# కేసీఆర్ భోజనం పెడుతుంటే.. సీఎం రేవంత్ బిర్యానీ పెడతాడని గెలిపిస్తే మోసం చేశాడు

- ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు
- మమత హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు
- అభివృద్ధే లక్ష్యంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పని చేశారు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు. మమత హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలు అభివృద్ధే లక్ష్యంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పని చేశారు.. ఇది అనుకోని ప్రోగ్రామ్, ఇక్కడకు ఇంతమంది సోదరులు వస్తారనుకోలేదు.. మా ఆడబిడ్డలు ఇంత తోపులాటలో ఇక్కడ వరకు వస్తారనుకోలేదు.. తెలంగాణ ప్రజలు మనకు రెండు దఫాలు అవకాశం ఇచ్చారు.. కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్లు నిర్మాణ బద్ధంగా పని చేశాం.. ప్రతి రంగంలో ఏ రంగమైన తెలంగాణ దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాం.



2014లో 64సీట్లు సాధిస్తే, 2018 లో 88 సీట్లతో రెండవసారి అధికారంలోకి వచ్చాం.. రాహుల్ గాంధీని పిలిచి నోటికి వచ్చినట్లు బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు.. యువతకు కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే మీకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చారు.. ఆడబిడ్డలు కేసీఆర్ 1 లక్ష రూపాయలు ఇస్తుంటే, తులం బంగారం ఇస్తాం అంటే నమ్మి ఓటు వేసి గెలిపించి మోసపోయారు.. వృద్ధులకు కూడా సినిమా చూపించారు, కేసీఆర్ ఒకరికి పింఛన్ ఇస్తుంటే మేము ఇద్దరికి ఇస్తామని మోసం చేశారు.. బలహీన వర్గాల సోదరులు నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించారు.


ఒకవిధంగా చెప్పాలి అంటే ఇది మనకు మంచిది, కొత్త ఒక వింత పాత ఒక రోత అన్నట్లు, కేసీఆర్ భోజనం పెడుతుంటే, ఆయన బిర్యానీ పెడతాడు అని గెలిపిస్తే మోసం చేశారు.. ఇలాంటి దుర్మార్గులు ఉంటారని ఆరోజుల్లో అంబేడ్కర్ ఊహించలేదు, అందుకే రీకాల్ వ్యవస్థ పెట్టలేదు. ఒక్క తప్పు ఓటు వేసినందుకు 5 ఏళ్లు శిక్ష పడుతుందని అప్పుడు అర్థం కాలేదు.. ముగ్గురు మొనగాళ్ల లాగా, ముగ్గురు మంత్రులు తిరుగుతున్నారు.. అందులో ఒకాయన బాంబుల మంత్రి.. పోయిన దీపావళి కి బాంబులు పేళతాయని ఇంతవరకు పేలలేదు.. ఆనాటి రోజులు తీసుకుని వచ్చామని పాట పెట్టారు అదే చేశారు ఎరువుల కోసం చెప్పులు వరుసలో పెట్టే కర్మ వచ్చింది.. నాడు మేము పోటీ చేస్తే మీరు పని చేశారు, మీ ఎన్నికలకు మేము పని చేస్తాం.

ప్రజలకు కాంగ్రెస్ పని తీరు పట్ల వాంతులు అయ్యేలా ఉన్నాయి, కావున మన పార్టీని ఉమ్మడి జిల్లాలో మనం అత్యధిక స్థాయిలో గెలుపొందాలి.. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ భరతం పట్టే బాధ్యత మన పైనే ఉంది.. డబ్బులు పంచి గెలవాలని వాళ్లు బావిస్తున్నారు, వారి భరతం మనం పడదాం.. నియోజకవర్గాల వారీగా, మండలాల వారిగా మనం సమావేశాలు ఏర్పాటు చేద్దాం.. పార్టీ నుండి మీకు సహాయ సహకారాలు అందుతాయని కేటీఆర్ తెలిపారు.

# తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది: సీపీఐ నారాయణ

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య
- బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనన్న నారాయణ

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు.

బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనని నారాయణ చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని అన్నారు. తొలుత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని అన్నారు. ఇది రూ. 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని... రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్పారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు.

# శిశు పాలుడు ఫామ్ హౌస్‌లో పడుకుండు

- కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల, జీ.ఓలు, ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్‌ను ఎద్దేవా చేసిన కిరణ్ కుమార్
- బీసీ రిజర్వేషన్లపై సవాల్ – 42 శాతం ఇవ్వగలవా కేటీఆర్? :ఎంపీ కిరణ్

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



బీజేపీ మాజీ మంత్రి కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్ధాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండు అని, రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు.

అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి ఆబద్దాలు చెప్పిండని కేటిఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు.

మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు

# అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?: సీఎం రేవంత్‌రెడ్డి

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ (KCR) సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి (Revanth Reddy) విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

**పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?**

‘‘పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి?శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.

**2034 వరకు పాలమూరు బిడ్డే సీఎం**

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతా. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం’’ అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.. చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి**

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ‘‘చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరురంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం?చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా. పాలమూరురంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా’’ అని సీఎం అన్నారు.

# హోండా షోరూంలోకి వరదనీరు.. చిక్కుకున్న 80 మంది సిబ్బంది

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్‌లో శుక్రవారం కురిసిన భారీ వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా ‘పైగా’ కాలనీ, విమాన నగర్ ప్రాంతాల్లో వరద బీభత్సం చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా హోండా షోరూమ్‌లోకి పెద్ద ఎత్తున వరదనీరు చేరడంతో సిబ్బంది చిక్కుకున్నారు.

షోరూమ్‌లో పనిచేస్తున్న సుమారు 80 మంది కార్మికులు వరదలో ఇరుక్కుపోయి సహాయం కోరారు. వెంటనే షోరూమ్ సిబ్బంది పోలీసులకు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DRF), హైడ్రా అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా, పోలీసులు, DRF బృందాలు రంగంలోకి దిగి రక్షణ చర్యలు చేపట్టాయి.

వరద కారణంగా ప్రధాన ద్వారాల ద్వారా బయటకు రాలేకపోయిన కార్మికులను షోరూమ్ వెనుక భాగం నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొందరిని DRF బృందాలు బోట్ల సాయంతో బయటకు తీసుకువచ్చాయి. సిబ్బంది అందరూ సురక్షితంగా రక్షించబడినట్లు అధికారులు తెలిపారు.

విమాన నగర్, పైగా కాలనీతో పాటు నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా వర్షం కారణంగా నీరు నిలిచిపోయింది. వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల మేరకు GHMC, పోలీస్, DRF బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి.

# చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

- చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి
- ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న
- మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా



**హైదరాబాద్ జూలై 18(సిద్దిపేట పవర్):**

చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు.

చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దుల ది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని... మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

# ఢిల్లీ హోటల్లో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు

- బనకచర్లపై రేవంత్ అబద్ధాలు మాట్లాడారన్న జగదీశ్ రెడ్డి
- మన నదులు మనకు లేకుండా కుట్ర చేస్తున్నారని మండిపాటు
- ఢిల్లీ నుంచి ఫోన్ రాగానే హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారని ఎద్దేవా



**హైదరాబాద్ జూలై 18(సిద్దిపేట పవర్):**

బనకచర్ల ప్రాజెక్టుపై అబద్ధాలు మాట్లాడిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. గోదావరి నదిని రేవంత్ ఏపీకి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఒక్కో హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి ధారాదత్తం చేస్తోందని... తెలంగాణవాదులు భయపడిందే నిజం అవుతోందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ నీళ్ల కోసం పోరాడారో... ఆ నీళ్లను రేవంత్ రెడ్డి ఏపీకి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. మన నదులు మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతోందని అన్నారు.

ఢిల్లీ నుంచి ఒక్క ఫోన్ కాల్ రాగానే రేవంత్ రెడ్డి భయపడి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారని... అక్కడ హోటల్లో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇచ్చింది చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడానికా? అని ప్రశ్నించారు.

గోదావరిబనకచర్లపై రెండు రాష్ట్రాల్లో వేర్వేరు వార్తలు వస్తున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. రేవంత్ తన పదవి కోసం కోట్లాది తెలంగాణ ప్రజల హక్కులను బలిపెడతారా? అని ప్రశ్నించారు. రేవంత్ చేసిన ద్రోహానికి తెలంగాణవాదుల రక్తం మరుగుతోందని అన్నారు. గురువులు మోదీ, చంద్రబాబు చెప్పినట్టు రేవంత్ నడుచుకుంటున్నారని... చంద్రబాబు సహాయకులు ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి మూటలు పంపినా తమకు అభ్యంతరం లేదని... కానీ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తే మాత్రం చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.



# సీఎం రిలీఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం

- సీఎం రిలీఫ్ సహాయ నిధి చెక్కుల పంపిణీ
- కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గజ్వేల్ తిరుపతి, పాలకొల్లు శేకుంతల, లింగాల పవిత్ర హాస్పిటల్ చేరగా అధిక ఖర్చుల నిమిత్తం కాగా కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చొరవతో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాజీ యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో సీఎం ఆర్ యఫ్ చెక్కులు గజ్వేల్ తిరుపతి రూ. 16.5 వేల రూపాయలు పాలకొల్లు శేకుంతల రూ. 19.5 వేల రూపాయలు లింగాల పవిత్ర రూ.14.5 వేల రూపాయలు మంజూరైయ్యాయి.లబ్ధిదారునికి కొండపోచమ్మ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.వీరితో పాటుగా మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్,కాదుర్ల రాజు పాలకొల్లు దయాకర్ రెడ్డి కేశమైన మహేందర్ యాదవ్ బొల్లు ఐల్లయ్య యాదవ్ కొలిప్యాక మల్లేశం జూపల్లి రామస్వామి బోయిని పుల్లయ్య కేశపురం పెద్దులు రాగుల నర్సయ్య కుకునూరి నారాయణ కుకునూరి నర్సింలు బాలయ్య తదితరులు ఉన్నారు.







# సిద్దిపేట లో అట్టహాసంగా జర్నలిస్టుల శిక్షణ తరగతులు

**సమాజాన్ని చైతన్యపర్చడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**సిద్దిపేట పవర్:**

ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు సిద్దిపేట లోని విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో Ai అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మన్ననలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక




బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ను సన్మానించిన ఆర్టిఐ ప్రతినిధులు

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 18..**

నూతనంగా దుబ్బాక ఎస్సై గారు భాద్యతలు చేపట్టిన కీర్తి రాజును శుక్రవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిద్దిపేట డిస్టిట అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్, సిద్దిపేట మైనారిటీ ప్రెసిడెంట ఎండీ సలీంలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువత డ్రగ్స్ కు అలవాటు పడొద్దని, సైబర్ నేరాలకు గురి కావద్దని పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతంగా పూర్తిచేసే విధంగా కృషి చేయాలని ఎస్సై తో చర్చించినట్లు తెలిపారు.



# చేర్యాల డివిజన్ ఏర్పాటుపై సీపీఐ సభలో తీర్మానం

**సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్**

**చేర్యాల, జూలై 18 (సిద్దిపేట పవర్)** చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ సిద్దిపేట జిల్లా 4వ మహాసభలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జిల్లా కమిటీ, నాయకత్వం ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. చేర్యాల నియోజకవర్గంగా, తాలూక కేంద్రంగా ఉండేదని రోజు రోజుకు అస్తిత్వాన్ని కోల్పోయి నేడు వెలవెలబోయిందని, చేర్యాలకు పూర్వ వైవం తీసుకురావడం కోసం గత 10 సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటే ఏకైక లక్ష్యంగా అనేక ధర్నాలు, రాస్తారోకోలు, 32 రోజులపాటు నిరాహార దీక్షలు నిర్వహించినప్పటికీ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని డివిజన్ చేయకుండా ఆశాస్త్రీయంగా విడదీసి మూడు ముక్కలు చేసి ద్రోహం చేసిందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నాటి టీపీసీసీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికల సభలో ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే డివిజన్ ప్రకటిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సీపీఐ పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.




# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు పూర్తి చేయాలి

**ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు**

**నంగునూరు, జులై 18 (సిద్దిపేట పవర్ )**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీల నిర్మాణాలు, జెండా ఆవిష్కరణలు పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్క పల్లి రాజు అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగఆదేశానుసారంఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి , విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్క పల్లి రాజు , ఎంఎస్పి ఉపాధ్యక్షుడు జేరి పోతుల లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ నంగునూర్ మండలంలోని ఉన్న అన్ని గ్రామాలలో ఎచేయూత పించను దారుల హక్కుల పోరాట సమితి గ్రామ నిర్మాణ కమిటీలు పూర్తిచేసుకుని వచ్చే ఆగస్టు నెల 13నఎల్బీ స్టేడియంహైదరాబాదులో జరిగే వికలాంగుల మహా సింహగర్జనను విజయవంతనికై నంగునూరు మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపుని చ్చారు. జులై 20న సిద్దిపేట జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్లో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంనికి మండలం నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలో సిద్దిపేట జిల్లా ఎంఎస్పి కార్యదర్శి ఆరేపల్లి కనకయ్య, ఎంఎస్పి నంగునూరు మండల్ అధ్యక్షులు దేవులపల్లి బాలరాజు, ఎమ్మెస్పీ జిల్లా సంయుక్త కార్యదర్శి కందికట్ల రాజు మాదిగ ,నాయకులు సుందు నర్సింలు , కట్కూరి యాదగిరి, విహెచ్పి సీనియర్ నాయకులు, దేవులపల్లి భూమయ్య, నర్సింగరావు, బిక్షపతి, కనకయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఏడీఏకు సన్మానం...!

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 18. ప్రతిని ధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండ వెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుకా మాత ఆలయాన్ని దర్శించుకున్న అగ్రికల్చర్ ఏడిఏ,పెద్ద గుండవెల్లి స్పెషలాఫీసర్ మల్లయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలా రోజుల నుండి అమ్మవారిని దర్శించుకోవాలని అనుకున్నాను కానీ నాకు అమ్మవారిని దర్శించుకుంటే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా మహిమలు ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి అమ్మవారి ఫోటోను బహుకరించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, క్యాషియర్ కొంద్ర యాదగిరి, శాశ్వత కార్యదర్శి చందిరి దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లు గారి ప్రభాకర్, కార్యదర్శి నిమ్మ సంజీవరెడ్డి, సభ్యులు చంద్రి కొండల్ రెడ్డి, నక్కల నర్సారెడ్డి, రాళ్లబండి ప్రవీణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన జగదేవపూర్ మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో తీవ్ర విషదానికి దారి తీసింది. ఘటన స్థలానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కాజోత్తు సోమాచారి (55) పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. రోజు మాదిరిగానే ఉదయం పాఠశాలకు వచ్చిన కొద్ది గంటల్లోనే నొప్పి వస్తుందని సహచర ఉపాధ్యాయులకు చెప్పాడు. టీచర్లు సోమచ్ అని జగదేవపూర్లోని ఓ ప్రైవేట్ క్లినిక్ తీసుకువచ్చారు. అది గమనించిన వైద్యుడు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కారులో హైదరాబాద్ కు తీసుకుపోతుండగా మార్గ



మధ్యలో మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

**టియు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి.**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారు అని,మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వృత్తి రిత్యా ఆర్థికంగా ఎంతో నష్టపోయినారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియు జేఏసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర జర్నలిస్టుల విభాగం నాయకులు పుట్ట రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లమల్ల శ్రీనివాస్, ఏలూరు బాబు, విద్యార్థి రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధమల్ల యాదగిరి, గిరిపల్లె మల్లేశం, చంద్రకళ ముక్కెర ఇస్తరి అక్కారం నర్సింలు, తెగులు కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి





**జనం తోడు, సిద్దిపేట అర్బన్:**

వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మహిళ పోలీస్ స్టేషన్ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించారు. పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఇన్స్పెక్టర్ వాసుదేవరావుకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను పట్టణాలలో ఉన్న వార్డులను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు. ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే మహిళల పట్ల సహనుభూతితో వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. భార్య భర్తలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు జాగ్రత్తగా పాటించాలని తెలిపారు. కౌన్సిలింగ్ వచ్చే భార్యాభర్తలకు మూడుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కలిసి కాపురాలు చేసే విధంగా కౌన్సిలింగ్ ఉండాలన్నారు వారి కాపురాలు నిలబెట్టే విధంగా వారి సాధక బాధకాలు తెలుసుకొని కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్, వాసుదేవరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు చంద్రయ్య, నాగరాణి, నవత, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కొమురవెల్లి వ్యక్తికి ప్యారిస్ లో అవార్డు

**అవార్డు అందుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**

**కొమురవెల్లి, జూలై 18 (సిద్దిపేట పవర్)** JSW పెయింట్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో సిద్దిపేట రీజియన్ కి అత్యుత్తమ సేల్స్ కనపర్చినందుకుగాను BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ప్యారిస్ లో అవార్డు అందుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి కృషిచేసిన నా కష్టమర్లకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలపడం జరిగింది... మీ అందరి సపోర్టుతో మీకు మరిన్ని సేవలు అందిస్తానని భవిష్యత్తులో మీ అందరి సపోర్ట్ ఇలానే ఉండాలి అని కోరుకుంటున్నాను విజ్ఞప్తి చేశారు

# హత్యాయత్నం కేసులో నలుగురి అరెస్ట్

**కొమురవెల్లి, జూలై 18 (సిద్దిపేట పవర్)**

భూతగాదాలతో వ్యక్తిపై దాడికి పాల్పడ్డ ఘటన కొమురవెల్లి PS ఆవరణలో గురువారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ రాజు గౌడ్ మాట్లాడుతూ.. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు నాయిని ప్రతాప్ రెడ్డి, యాదిరెడ్డి, వెంకట్ రెడ్డి, రామపురం మహేశ్వర రెడ్డిలను అరెస్ట్ చేసి వారు ఉపయోగించిన కట్టెలను, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.





# ఇష్టనుసారంగా పదవులు ప్రకటిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- **నూతనంగా నియమించిన చిన్నకోడూరు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పదవి చెల్లదు**
- **జిల్లా అధ్యక్షుడు విజయ్ ను కలిసిన చిన్నకోడూరు మండల నాయకులు**

**సిద్దిపేట పవర్ చిన్నకోడూరు జూలై 18:**

చిన్నకోడూరు మండలంలోని కొంతమంది నాయకులు వారికి ఇష్టం వచ్చినట్టు పదవులు ప్రకటించుకుంటున్నారని చిన్నకోడూరు మండల సీనియర్ నాయకులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ లో కొంతమంది వ్యక్తులు పార్టీ పేరు చెప్పుకుంటూ పార్టీ కి పని చేయకుండా వారి పైరోలకు పని చేసుకుంటూ అధిష్టానం ఎలాంటి పదవులు ఇవ్వకున్నా వారికీ వారే పదవులు వచ్చినట్టు ప్రకటించు కుంటూ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా శుక్రవారం ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పదవి వచ్చినట్టు కొంతమంది ప్రకటించుకున్నారని ఇట్టి విషయంపై చిన్నకోడూరు మండలానికి సంబంధించిన సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ ను కలిసి జరిగిన విషయం తెలియజేయగా తాను నూతనంగా ఎవరికి ఎస్సి సెల్ మండల కన్వీనర్ పదవి ఇవ్వలేదని అలా ఎవరైనా ఇష్టానుసారంగా ప్రకటించు కుంటే వారిపై పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, నాయకులు గొట్టి పర్తి చందు తదితరులు పాల్గొన్నారు

# ఒక వంద యాభై కోట్ల చెక్కుల పంపిణీ....

- **విద్య, వైద్యానికి ప్రాధాన్యత...**
- **అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు...**
- **ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు...**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ నియోజకవర్గం లోని 260మంది లబ్ధిదారులకు రూ 1.50కోట్ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుప్రభాతరావ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, ముత్యం గౌడ్, దేమే యాదగిరి, బాబర్, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...






# ఘనంగా మైదాకు సంబరాలు

**సిద్దిపేట పవర్ సిద్ధిపేట జూలై 18** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు మైదాకు సంబరాలు ఘనంగా జరిగాయి. ఆషాడ మాసం చివరి శుక్రవారం మహిళా కళాశాలలో మహిళా సిబ్బంది విద్యార్థినులు మైదాకుతో సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాన కాలంలో మైదాకు చేతులకు పెట్టుకోవడం వల్ల కొత్తగా వచ్చిన వాన నీటికి చేతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జిశాం మాట్లాడుతూ ఆడపిల్లలు ఆచార సంప్రదాయాలను గౌరవించాలన్నారు తద్వారా ఆరోగ్యం ఆనందం రెండు తమ సొంతమవుతాయి అన్నారు.. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టరే శ్వేత మాట్లాడుతూ ఆషాడ మాసం మైదాకు చెట్లు కొత్త చివుళ్ళతో ఆరోగ్యానికి ఎలాంటి హాని తలపెట్టకుండా ఉపయోగపడుతుందన్నారు.. అందుకే ప్రతి ఒక్కరూ వానాకాలంలో తప్పకుండా మైదాకును పెట్టుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సువర్ణ దేవి, ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ ఎస్ స్వప్న, దోస్త్ కోఆర్డినేటర్ డి కిషోర్, గణాంక శాస్త్ర విభాగాధిపతి ఎం హరి ప్రసాద్ మరియు బోధనేతర సిబ్బంది శ్రీనివాస్,ఇలియాస్,సత్యనారాయణ,అయోధ్య,శ్రీకాంత్,

# యువత చెడు మార్గాల్లో వెళ్లొద్దు

**ఎనుమాముల సిఐ జవ్వాజి సురేష్**

**సిద్దిపేట పవర్ వరంగల్ జూలై 18:**



యువత చెడు మార్గంలోకి వెళ్లకూడదని గంజాయి మత్తులో పడకుండా తల్లిదండ్రులకు మంచి పెరు తేవాలి ఎనుమాముల సిఐ జవ్వాజి సురేష్అన్నారు.14 డివిజన్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ కమిషనర్ సన్ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు బానిసై తల్లిదండ్రుల మాటలు వినకుండా గంజాయి మత్తులో ఎలాంటి సంఘటన చేస్తున్నారో వారికి తెలుస్త లేదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపవద్దని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని శాంతి భద్రతలను ఉల్లంఘించకూడదని బహిరంగ ప్రదేశాలల్లో మద్యం సేవించరాదని అన్నారు. రాత్రి సమయంలో 10 దాటిన తర్వాత రోడ్లపై తిరగ కూడదని అత్యవసరాల నిమిత్తం 100,112 కు సమాచారం ఫోన్ చేయాలని ఎవరైనా అపరిచితులు కనబడినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# అత్యాయత్నం కేసులో నిందితులను అరెస్టు చేసిన కొమురవెల్లి ఎస్ఐ రాజు

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి 18**

ఆలేటి రాణి భర్త రాంరెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కొమరవెల్లి ఎస్ఐ హత్యాయత్నం కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు కేసు పరిశోధనలో భాగంగా 18.07.2025 నిందితులగు నాయిని ప్రతాప్ రెడ్డి, నాయిని యాదిరెడ్డి, రామపురం మహేశ్వరరెడ్డి,నాయిని వెంకట్ రెడ్డిలను అరెస్ట్ చేసి, వారు ఉపయోగించిన కారు, కట్టెలను, 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు కొమురవెల్లి ఎస్ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు 1).నాయిని ప్రతాప్ రెడ్డి తండ్రి పెంటారెడ్డి, వయస్సు 54 సంవత్సరాలు, నివాసం: IDA బొల్లారం, జిన్నారం మండలము,సంగారెడ్డి జిల్లా. N/o అయినాపూర్ గ్రామం, కొమురవెల్లి మండలం, సిద్దిపేట జిల్లా 2). నాయిని యాదిరెడ్డి తండ్రి పెద్దా రెడ్డి, వయస్సు: 49 సం.లు,, నివాసం: IDA బొల్లారం, జిన్నారం మండలము, సంగారెడ్డి జిల్లా. N/o అయినాపూర్ గ్రామం, కొమురవెల్లి మండలం, సిద్దిపేట జిల్లా 3). రామాపురం మహేశ్వర్ రెడ్డి తండ్రి గోవింద్ రెడ్డి, వయస్సు: 50 సం.లు, నివాసం: IDA బొల్లారం, జిన్నారం మండలము, సంగారెడ్డి జిల్లా 4). నాయిని వెంకట్ రెడ్డి తండ్రి చంద్రా రెడ్డి, వయస్సు: 58 సం.లు నివాసం: అయినాపూర్ గ్రామం, కొమురవెల్లి మండలం, సిద్దిపేట జిల్లా వీరిని రిమాండ్ పంపినట్లు తెలిపారు.



# చర్చిలో చెప్పుల స్టాండు మీద పడి చిన్నారి మృతి

- **నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం**
- **అందజేత సీఐ జవ్వాజి సురేష్**

**సిద్దిపేట పవర్ వరంగల్ జూలై 18**



చర్చిలో చెప్పుల స్టాండ్ మీద పడి చిన్నారు మృతి చెందిన సంఘటన వరంగల్ నగరంలోని పట్టణంలో డివిజన్ సుందరయ్య నగరంలో చోటుచేసుకుంది. స్థానిక సిఐ జవ్వాజి సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నగరంలోని 14వ డివిజన్ సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన వల్లెపు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు గురువారం వనభోజనాల కోసం కుటుంబ సమేతంగా వెళ్లారు. పిండ్లిగుండ్ల చర్చి లోపల ఇద్దరు పిల్లలు ఆడుకుంటూ చెప్పుల స్టాండ్ ను కదిలించడం తో కళ్యాణి మీద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ అందించిన అనంతరం హైదరాబాద్కు రేఫర్ చేయగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సీఐ జవ్వాజి సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వహించాలని మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు.